శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో కార్పొరేటర్ ముమ్మన

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ 95వ వార్డు పురుషోత్తపురం మెయిన్ రోడ్డులో గల శ్రీ వేణు గోపాల స్వామి దేవాలయంలో అంగ రంగ వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా పెందుర్తి బిజెపి నాయకులు, స్థానిక కార్పొరేటర్ ముమ్మన దేముడు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అధ్యక్షులు కోరాడ చందు యాదవ్ బిజెపి 95, 97వ వార్డుల అధ్యక్షులు చిక్కాల సతీష్, బీజేపీ 95, 97వ వార్డుల సోషల్ మీడియా కన్వీనర్ కంచిబోయిన వెంకట సంతోష్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రూ.75 లక్షలతో అభివృద్ధి పనులకు నగర మేయర్ శంకుస్థాపన

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే కూటమి ప్రభుత్వము యొక్క ప్రధాన కర్తవ్యం అని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఆయన 4 వ జోన్ 30వ వార్డు పరిధిలో సుమారు 75 లక్షల వ్యయంతో తాగునీటి పైప్లైన్లు,, భూగర్భ డ్రైనేజీ పనులకు విశాఖ దక్షిణం నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, వార్డ్ కార్పొరేటర్ కోదూరు అప్పలరత్నం, టిడిపి నాయకులు సీతం రాజు సుధాకర్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిలోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని తెలిపారు. ఎన్నికల ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 15 నుంచి స్త్రీ శక్తి పథకంలో భాగంగా రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పించడం జరిగిందని తెలిపారు. విశాఖ నగర అభివృద్ధి తోపాటు సంక్షేమ పథకాలు అమలులో రాష్ట్ర ప్రభుత్వం అనునిత్యం కృషి చేస్తుందని కొనియాడారు. 30 వ వార్డులో ఏవీఎన్ కాలేజీ సమీపంలో ఉన్న పంపు హౌస్ నందు సుమారు రూ. సుమారు 37.25 లక్షల వ్యయంతో చంద్రబాబు నాయుడు కాలనీ, కోడిపందాల వీధి, జాలారిపేట, పిల్ల అప్పన్న క్లబ్ రోడ్డు తదితర ప్రాంతాలలోని నీరు కలుషితం కాకుండా ప్రజలకు మెరుగైన తాగునీరు అందించేందుకు నూతన పైపులైన్లను వేసేందుకు, అలాగే సుమారు రూ. 37.75 లక్షల వ్యయంతో పెద్దమ్మ వారి ఆలయం రోడ్డు పిల్ల అప్పన్న క్లబ్ రోడ్డు శాలిపేట ప్రధాన రహదారి విశాఖ సెంట్రల్ షాపింగ్ మాల్ రోడ్డు కుమ్మర వీధి అఫీషియల్ కాలనీ ప్రజాపిత బ్రహ్మకుమారిస్ కేంద్రం విద్యాలయం భవనం తదితర ప్రాంతాలలో భూగర్భ డ్రైనేజీ మ్యాన్ హెూల్స్ ఓవర్ ఫ్లో అవకుండా పైపులైన్లను మార్చేందుకు నేడు శాసనసభ్యులు తో కలిసి శంకుస్థాపన చేసామన్నారు. అనంతరం దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని, దక్షిణ నియోజకవర్గం 30 వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాలలో 75 లక్షల రూపాయల అంచనాలతో తాగునీరు, భూగర్భ డ్రైనేజీ మ్యాన్ హెూల్స్ పైపుల మార్పుకు నేడు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. దీనివలన వార్డులోని పలు కాలనీ వాసులకు మెరుగైన తాగునీరు అందించగలమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, జనసేన వార్డు ప్రెసిడెంట్ యజ్ఞశ్రీ,, జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దిపాలెంలో మెగా ఉచిత నేత్ర వైద్య శిబిరం

విశాలాంధ్ర - అనందపురం : ఆనందపురం మండలంలోని పెద్దిపాలెం యం.పి.పి స్కూల్ ప్రాంగణంలో ఓఎస్ జి ఫౌండేషన్, శంకర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మెగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. మొత్తం 50 మందికి పరీక్షలు జరగగా, వారిలో 20 మందికి శస్త్రచికిత్స అవసరమని వైద్యులు గుర్తించారు. శస్త్రచికిత్స అవసరమైన వారికి సోమవారం ఉదయం 7 గంటలకు పెద్దిపాలెం నుండి ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించి ఆసుపత్రికి తరలించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు ఓ ఎస్ జి ఫౌండేషన్ నిర్వాహకులు శివ దళాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గౌతమీ, క్యాంప్ కోఆర్డినేటర్ రాజు, శంకర్ ఫౌండేషన్ వైద్య బృందం, విద్యావేత్త బావిశెట్టి రాజు, ప్రధానోపాధ్యాయులు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు సాయి జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం పరిధిలోని యాదవ సంఘాల ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం కృష్ణా ష్టమి వేడుకల్లో భాగంగా మల్కాపురం విజ్ఞాన మండలి యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన విజ్ఞాన మండలి యాదవ సంఘం కుల పెద్దలతో పాటు స్థానిక నాయకులు పాల్గొని విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు ఈ కార్యక్రమం మూడు రోజుల పాటు సాగుతుందని కుల పెద్దలు తెలిపారు అదే విధంగా కొత్త నక్కవానిపాలెం హిమాచల్ నగర్ ప్రాంతాల్లో శ్రీకృష్ణుని విగ్రహ ప్రతిష్ట , సాంస్కృత ఆహుతులను విశేషంగా ఆవట్టు కున్నాయి. భక్తిశ్రద్ధలతో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

సన్ స్కూల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర - తగరపువలస : శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలను సన్ స్కూల్ నందు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. పాఠశాల కరస్పాండెంట్ కైతపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ భగవద్గీతను ఈ లోకానికి ఉపదేశించిన శ్రీకృష్ణ పరమాత్ముని ఆశీర్వాదాలు ప్రతి ఒక్కరికి ఉండాలని, చిన్నారులందరినీ ఆశీర్వదిస్తూ,శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకలలో సుమారు 227 మంది విద్యార్థులు వెన్న చిలుకుట, రాధాకృష్ణ ఉయ్యాల, బాలకృష్ణుని ఉయ్యాల, బృందావనం,గోవర్ధనగిరి, వసుదేవుడు - కృష్ణుడు, గోకులం, రేపల్లె, యశోద కృష్ణుని దండించుట, ఉట్టి కొట్టుట, శ్రీకృష్ణుడు-గోపిక వేషధారణలు మరియు సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ప్రదర్శించి ఆహుతులను అలరింపజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని చిన్నారులందరినీ అభినందించారు.

సిరసపల్లి కుంచిరాజు సంస్మరణ సభ : సీపీఐ జిల్లా సమితి నివాళి

విశాలాంధ్ర - గాజువాక : ఉక్కు విశ్రాంత ఉద్యోగి, చిన గంట్యాడ సీపీఐ శాఖా సభ్యురాలు సిరస పల్లి కుమారి భర్త సిరసపల్లి కుంచిరాజు మృతి పట్ల సీపీఐ జిల్లా సమితి నివాళులు అర్పించింది. కుంచిరాజు సంస్మరణ కార్యక్రమం గాజువాక 72వ వార్డు చిన గంట్యాడలో జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె.రెహ్మాన్ మాట్లాడుతూ సిరసపల్లి కుంచిరాజు మృతి బాధాకరమని అన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జీవిఎంసి సిపిఐ ఫ్లోర్ లీడర్, వార్డు కార్పొరేటర్ ఏజె.స్టాలిన్, జిల్లా సహాయ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు ఎం.మన్మధరావు, ఎన్. నాగ భూషణం, కె.వనజాక్షి, జిల్లా సమితి సభ్యులు జి.ఆనంద్, జి.రాంబాబు, కాసుబాబు, జి.జయ, నాయకులు అప్పారి విష్ణు మూర్తి, బి.పుష్పలత పాల్గొన్నారు.

సర్దార్ గౌతు లచ్చన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిరప్రసాద్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : భావితర పౌరులందరూ సర్దార్ గౌతు లచ్చన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ విద్యార్థులకు పిలుపు నిచ్చారు. సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి సందర్భంగా శనివారం ఉదయం గ్రీన్ పార్క్ హెూటల్ జంక్షన్ వద్ద గల సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలంకరణ చేసి జయంతి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ సర్దార్ గౌతు లచ్చన్న జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశభక్తితో ఎన్నో త్యాగాలను, ఉప్పు సత్యాగ్రహం వంటి అనేక పోరాటాలు చేసి మనకు స్వాతంత్ర్యం రావడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 35 సంవత్సరముల పాటు శాసనసభ్యులుగా పనిచేసి ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం, ప్రజల కోసం పోరాడిన యోధుడని అన్నారు. అటువంటి మహనీయుని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. జిల్లా బీసీ స్టడీ సర్కిల్లో ఉన్న విద్యార్థిని విద్యార్థుల సౌకర్యార్థం కంప్యూటర్లు, కాంపిటేటివ్ ఎగ్జామ్స్ ప్రిపేర్ అవుతున్న వారికి స్టడీ మెటీరియల్ అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్దార్ గౌతు లచ్చన్న కుటుంబ సభ్యులు యార్లగడ్డ వెంకన్న చౌదరి, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామారావు, ప్రొఫెసర్ వివేకానందమూర్తి, కేశాని వెంకటేశ్వరరావు, శెట్టిబలిజ సంఘం ప్రెసిడెంట్ గుత్తుల మధుసూదన రావు, శ్రీశయన సంఘం సెక్రటరీ ఒమ్మిడి రమణ, ఇతర అధికారులు, బీసీ సంక్షేమ హాస్టల్స్ విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న బెహరా

విశాలాంధ్ర - సింహాచలం : గ్రేటర్ విశాఖ 91 వ వార్డు పాత గోపాలపట్నంలో శ్రీ వేణుగోపాల స్వామి సహిత జగన్నాథ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి పంచరాత్రి మహోత్సవాలు, 92 వ వార్డు వెంకటాపురంలో శ్రీ శ్రీ శ్రీ వేణుగోపాల మహాగణపతి, అభయాంజనేయ స్వామి, సుబ్రహ్మణ్య స్వామి, సాయిబాబా వారి ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి మహోత్సవం, 98 వ వార్డు అప్పన్నపాలెం శ్రీ శాంతి గీత సేవా సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ గోపీజన వల్లభ స్వామి దేవాలయంలో జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ నాయకులు బెహరా భాస్కరరావు స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో గొంతిన నాగరాజు, బెహరా సత్యనారాయణ, అట్టా శంకర్, గొలగాన కనక రాజు, కొండబాబు, నైదాన ఈశ్వరరావు, శ్రీను, రాజు, రాము, సంతోష్, రామకృష్ణ, నాగేశ్వరరావు ఒమ్మి సత్యారావు, ఉప్పిలి కనకరాజు, గొంతిన నాగరాజు, బెహరా సత్యనారాయణ అట్ట శంకర్, హరి, పల్లా సూరిబాబు, పురుకూటి అప్పలరాజు, నూకరాజు ఉరుకూటి రాజేష్, ఉరుకూటి సురేష్, ఉరుకుటి మహాలక్ష్మి, నూనెల అప్పల నాయుడు, కోన రాజు, నూనెల కనకరాజు, ఎలమంచిలి దుర్గారావు, కనకరాజు, వాసు, కోండ్రి వెంకటేష్, ఉప్పిలి వెంకటేష్, రాజేష్ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విద్యాభారతి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు స్పందన

విశాలాంధ్ర - పెందుర్తి : విద్యాభారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్‌కు అనుబంధంగా ఉన్న భారతీయ విద్యా కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలకు మంచి స్పందన లభించిందని భారతీయ విద్యాకేంద్రం చైర్మన్ గొల్లవిల్లి నాగేశ్వరరావు, ప్రదాన కార్యదర్శి వేదనభట్ల రామసత్యన్నారాయణ తెలిపారు. విశాలాక్షి నగర్ లో బివికే విద్యాకేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఆగష్టు 14,15 తేదీలలో సమితి స్థాయి ఆటల పోటీలు నిర్వహించగా, 350 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. వారిలో 192 మంది క్రీడాకారులు విద్యాభారతి ఆంధ్రప్రదేశ్, ఆగష్టు 17,18,19 తేదీలలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనుటకు అర్హత సాధించారని చెప్పారు. విద్యాభారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్ కు అనుబంధంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ లోని 180 విద్యాలయాలనుండి 700 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని చెప్పారు. ఈ పోటీలు మూడు శ్రేణు లలో బాల (6,7,8 తరగతులు), కిశోర (9,10 తరగతులు), తరుణ (11,12 తరగతులు)గా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మూడు రోజుల పోటీలలో అథ్లెటిక్స్‌తో పాటు కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, షటిల్, హాండ్ బాల్,మాల్కంబ్, బాస్కెట్ బాల్, చదరంగం వంటి క్రీడలతో పాటు యోగాలో పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై నిర్వహించే విద్యా భారతి భారతీయ పరంపరాగత ఆటలకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి సంవత్సరం మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని ఆటలు ఆడిస్తామని నాగేశ్వరరావు, రామసత్యన్నారాయణ తెలియచేసారు.

శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే అదీప్‌రాజ్

విశాలాంధ్ర - పెందుర్తి : పెందుర్తి నియోజకవర్గం పరిధిలోని పలు దేవాలయాలలో జరిగిన శ్రీ క్రుష్ణాష్టమి వేడుకల్లో పెందుర్తి మాజీ ఎమ్మెల్యే, వైసిపి రాష్ట్ర యువజన సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు అన్నంరెడ్డి అదీప్ రాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెందుర్తి మండలం పురుషోత్తపురం శ్రీ కృష్ణ ఆలయం, సబ్బవరం మండలం ఎంపీడీఓ ఆఫీస్ దరి శ్రీ కృష్ణ ఆలయంలో కమిటీ పెద్దల ఆహ్వానం మేరకు అన్నంరెడ్డి అదీప్ రాజ్, పెందుర్తి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు .గండి రవికుమార్ వేడుకల్లో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుష్ట శిక్షణ, శిష్ట రక్షణకై శ్రీకృష్ణుడు భువిపై విలసిల్లిన పర్వదినం శ్రీక్రుష్ణాష్టమి అని, ప్రతి ఒక్కరి జీవితంలో కష్టాలు తొలగి సుఖసంతోషాలు నిండాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. పెందుర్తి నియోజకవర్గం ప్రజలకు, వైస్సార్సీపీ నాయకులకు, కుటుంబసభ్యులకు శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేసారు. కార్యక్రమంలో వైస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి కోటాన రాము, వైస్సార్సీపీ నాయకులు పల్ల కృష్ణ, ధనిమిరెడ్డి శ్రీనివాసరావు, యడ్ల నాయుడు, సిరపరపు వాసు, కరక రాము , గురి శ్రీనివాస్, గండి రవికుమార్ యువ సైన్యం సభ్యులు పాల్గొన్నారు.

ఏసీఏ అధ్యక్షులుగా కేశినేని శివ నాథ్ (చిన్ని) ఎన్నిక

విశాలాంధ్ర - పీఎం పాలెం : ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవమైంది. తాడేపల్లిలోని విజయవాడ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో ఏసీఏ అధ్యక్షుడిగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), కార్యదర్శిగా రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్ష పదవి ఎన్నిక సాంకేతిక కారణాలతో వాయిదా పడగా, 34 మందితో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. మూడేళ్ల కాలపరిమితితో ఏపీలో క్రికెట్ అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయనుంది. భవిష్యత్తులో చేపట్టే పనులు, స్టేడియాల నిర్మాణం, టోర్నమెంట్ల నిర్వహణపై సమావేశంలో సమీక్ష నిర్వహించారు. ఎన్నికకు మాజీ ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేశ్ కుమార్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఏసీఏ అధ్యక్షుడు కేశినేని చిన్ని మాట్లాడుతూ తమపై కార్యవర్గం ఉంచిన నమ్మకాన్ని నిలబెడతామని చెప్పారు. రాబోయే మూడేళ్లలో ఏసీఏ ద్వారా క్రికెట్ అభివృద్ధికి, స్టేడియాల్లో మౌలికవసతుల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఏపీకి చెందిన క్రికెట్ క్రీడాకారులు అంతర్జాతీయ మ్యాచుల్లో, ఐపీఎల్లో ఆడే విధంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. అందుకు కావాల్సిన సపోర్టింగ్ స్టాఫ్, కోచ్లను ఏర్పాటు చేస్తామన్నారు. విశాఖపట్నం స్టేడియంలో జరుగుతున్న ఏపీఎల్ సీజన్-4 విజయవంతంగా జరుగుతుందన్నారు. ఏసీఏ ప్రతిష్ఠ మరింతగా పెంచే విధంగా కృషి చేస్తామని కేశినేని చిన్ని హామీ ఇచ్చారు. ఈ మీడియా సమావేశంలో ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు పాల్గొన్నారు.

గీతం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

విశాలాంధ్ర - మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో "రాష్ట్రనీతి" అనే అంశంపై నగరంలోని పాఠశాలల విద్యార్థులకు వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగరంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొని సమకాలీన సామాజిక-రాజకీయ అంశాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. పోటాపోటీగా జరిగిన ఈ వక్తృత్వ పోటీలలో విజేతలను ఎంపిక చేయగా మొదటి బహుమతి రూ.10,000ను టింపనీ సీనియర్ సెకండరీ స్కూల్ కు చెందిన టిమ్ 3 (తనిష్ జైన్, శంభవి డాంగ్వాల్, శివికా జోషి) గెలుచుకున్నారు. రెండవ బహుమతి రూ.7,000ను కేంద్రీయ విద్యాలయ, స్టీల్ ప్లాంట్ కు చెందిన టిమ్ 3 (భూమికా కుమారి జాంగ్రా, కనిష్క కనపార్థి, మజ్జి రూప శ్రీ) గెలుచుకున్నారు. మూడవ బహుమతి రూ.5,000ను అదే పాఠశాల అయిన కేంద్రీయ విద్యాలయ, స్టీల్ ప్లాంట్ కు చెందిన టిమ్ 1 (అన్యా అవంతిక, శ్రియాన్షి ఘోష్, ప్రయాగ శివ జ్యోతి) గెలుచుకున్నారు. ఈ సందర్భంగా గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎర్రోల్ డిసోజా విద్యార్థులకు సర్టిఫికేట్లు, నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు పొలిటికల్ సైన్స్ విభాగం అన్ని పాల్గొన్న పాఠశాలలకు, ఫ్యాకల్టీ మెంటర్లకు మరియు విద్యార్థి వాలంటీర్లను వైస్ ఛాన్సలర్ అభినందించారు.

కేవీపీ రామచంద్రరావుకు షఫీ స్వాగతం

విశాలాంధ్ర - పెందుర్తి : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీ కేవీపీ రామ చంద్రరావుకు విశాఖ విమానాశ్రయంలో యువజనకాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ షఫీ ఉల్లా ఘన స్వాగతం పలికారు విశాఖ పర్యటనకు వచ్చిన రామచంద్రరావుకు పూల బొకే అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలు అంశాలపై రామచంద్రరావుతో నఫీ చర్చించారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పచ్చి దగా

ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి విమర్శ

విశాలాంధ్ర - విశాఖ సిటీ : మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పచ్చి దగా అని వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి విమర్శించారు. శనివారం వైసీపీ నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. నాడు రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచిత బస్సు అని హామీ ఇచ్చి నేడు ఫ్రీ బస్సు పథకానికి అడుగడుగునా షరతులు పెడుతున్నారన్నారు. ఇది స్త్రీ శక్తి కాదు స్త్రీ వంచన పథకం అని ఏద్దేవా చేశారు. ఉత్తరాంధ్రా నుంచి తిరుపతి వెళ్లడానికి 13 బస్సులు మారాలా అని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ కాదు, సూపర్ చీట్ అని ఏద్దేవా చేశారు. మహిళలు, రైతులు, నిరుద్యోగులు సహా అందరికీ మొండిచేయి చూపించారని మండిపడ్డారు. అన్ని బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం అమలు చేయాలి ఇది మీ స్పెషల్ ఫ్లైట్ల ఖర్చుతో సమానం. మీకు లేని షరతులు పేద మహిళలకెందుకు? చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, లోకేష్‌ను నిలదీశారు. 16 రకాల బస్సులుంటే కేవలం 5 రకాల బస్సుల్లోనే ఉచిత ప్రయాణం, మిగిలిన బస్సుల్లో లేదు అని చెబుతున్నారన్నారు.

వరుస విజయాలతో దూసుకుపోతున్న క్యాపిటల్ అమరావతి రాయల్స్

జట్టును ముందుండి నడిపించిన కెప్టెన్ హనుమ విహారి

విశాలాంధ్ర - పీఎంపాలెం : ఆంధ్ర ప్రీమియర్ లీగ్ సీజన్ -4 లో క్యాపిటల్ అమరావతి రాయల్స్ వరుసగా నాలుగో విజయాన్ని నమోదు చేసి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. శనివారం మధ్యాహ్నం విశాఖ పట్నం లోని ఏసీఏ - వీడీసీఏ మైదానంలో సింహాద్రి వైజాగ్ లయన్స్ తో జరిగిన మ్యాచ్‌లో ఏడు వికెట్ల తేడాతో క్యాపిటల్ అమరావతి రాయల్స్ జట్టు ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడిపోయి తొలుత బ్యాటింగ్ చేసిన సింహాద్రి వైజాగ్ లయన్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 139 పరుగులు చేసి ప్రత్యర్థి ముందు 140 పరుగుల స్వల్ప విజయ లక్ష్యాన్ని ఉంచింది. సింహాద్రి వైజాగ్ లయన్స్ బ్యాటర్లలో కే. హెచ్ రెడ్డి 34 బంతులలో ఐదు ఫోర్ లతో 41 పరుగులు చేయగా, పి.ఆర్.కుమార్ 14 బంతుల్లో మూడు సిక్స్ లు రెండు ఫోర్ లతో 30 పరుగులు సాధించారు. అనంతరం జట్టులో జె.దుర్గా కుమార్ 14, కె.ఏ.కుమార్ 18 పరుగులు మినహా ఇతర బ్యాటర్లు ఎవరు కనీసం రెండు అంకెలు స్కోర్ చేయలేకపోయారు. అదేవిధంగా క్యాపిటల్స్ అమరావతి రాయల్స్ జట్టు బౌలర్లు వై.సందీప్ మూడు ఓవర్లలో 11 పరుగులు ఇచ్చి మూడు కీలక వికెట్లు తీయగా బి.ఎస్ కుమార్ ,హనుమ విహారి, బందారు అయ్యప్ప రెండేసి వికెట్లు తీశారు. అనంతరం 140 పరుగుల లక్ష్యం తో బరిలో దిగిన అమరావతి రాయల్స్ బ్యాటర్లు హనుమ విహారి, మాన్యాల ప్రణీత్ లు తొలి వికెట్ కు 33 బంతుల్లో 61 పరుగుల భాగస్వామ్యాన్ని నమోదు చేసి మరో ఐదు ఓవర్లు మిగిలి ఉండగానే మూడు వికెట్లు కోల్పోయి 140 పరుగులు చేసి ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించారు. అమరావతి రాయల్స్ కెప్టెన్ హనుమ విహారి 41 బంతులలో ఒక సిక్స్, తొమ్మిది 9 ఫోర్ లతో 62 పరుగులు చేయగా ఇంపాక్ట్ ప్లేయర్ గా బరిలో దిగిన ఎం.ప్రణీత్ 21 బంతుల్లో నాలుగు సిక్స్ లు మూడు ఫోర్ లతో 44 పరుగులు చేశాడు. సింహాద్రి వైజాగ్ లయన్స్ జట్టు బౌలర్లలో టి.విజయ్ రెండు వికెట్లు జై దుర్గా కుమార్ ఒక వికెట్ తీసుకున్నారు. అద్భుతంగా రాణించి 62 పరుగులు చేయడమే కాకుండా రెండు వికెట్లు తీసిన అమరావతి రాయల్స్ కెప్టెన్ హనుమ విహారి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు.

వెంకటాపురంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర - పద్మనాభం : పద్మనాభం మండలం వెంకటాపురం పంచాయతీ పరిధిలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు .ప్రతి ఏడాదిలాగా ఈ ఏడాది కూడా గ్రామస్తులంతా ఏకమై శ్రీకృ ష్ణుడికి విశేష పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరం చిన్నపిల్లలు శ్రీకృష్ణ వేషధా రణలు గోపిక వేషధారణలతో అందరినీ అలరించారు. గ్రామంలోని యువతీ యువకులందరూ కలిసి శ్రీ కృష్ణాష్టమి ఉత్సవంలో భాగంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్రి రమణ ఎంపీటీసీ శీర. సూరప్పుడు, ఎక్స్ ఎంపీటీసీ గంగరాజు, సన్యాసప్పుడు, కర్రీ శ్రీను, జి.తాతన్న, పి.రాము, ఎన్ నాయుడు, కె.సన్యాసప్పుడు, బి.అప్పారావు, ఏ.బంగారు బాబు, కర్రీ గణేష్ స్థానిక గ్రామస్తుల ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది.

వెంకటాద్రిపై శ్రీనివాసుని దర్శించుకున్న మేయర్ పీలా



విశాలాంధ్ర - పెందుర్తి : ఉత్తరాంధ్ర తిరుపతిగా బాసిల్లుతున్న పెందుర్తి వెంకటాద్రి పై గల శ్రీ వెంకటేశ్వర స్వామిని జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు శనివారం దర్శించుకున్నారు ఆయనకు ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. పీలా శ్రీనివాసరావు పేరున ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని మేయర్ శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. కాగా వెంకటాద్రిపై స్వామివారి సన్నిధి నుండి కళ్యాణ మండపం వరకు కాలువ నిర్మాణానికి సహకరించాలని రామానుజాచార్యులు విజ్ఞప్తి చేయగా మేయర్ సానుకూలంగా స్పందించారు శనివారం తెల్లవారుజామునుండి స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

విపత్తు నిర్వహణలో జీవీఎంసీ అత్యంత అప్రమత్తం : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : భారీ వర్షాలు, వరదలు, గాలివానలు, వడగళ్ల వాన వంటి సహజ విపత్తులను సమర్థంగా ఎదుర్కొనేందుకు మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ అన్ని విభాగాలు తక్షణ చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించడమైనదని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటన ద్వారా శనివారం తెలియజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ వివరిస్తూ భారత వాతావరణ శాఖ %-% అమరావతి వాతావరణ కేంద్రం సమాచారం మేరకు రాష్ట్రంలో వర్షాలు అధికంగా కురుస్తున్నాయని, మూడు రోజులు పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. విశాఖ నగరంలో భారీ వర్షాలు,ఉరుములు, మెరుపులు, బలమైన గాలులు వీచే అవకాశం ఉన్నందున ఇప్పటికే జీవీఎంసీ అప్రమత్తంతో ముందస్తుగా ప్రత్యేక చర్యలను చేపట్టిందన్నారు. కొండవాలు, లోతట్టు, మురికివాడ ప్రాంతాల ప్రజలకు రక్షణ కల్పించే దిశగా శిథిలావస్థలోనున్న భవనాలను గుర్తించి నగరంలో గల పటిష్టమైన సామాజిక భవనాలు, పాఠశాల భవనాలను అత్యవసర ఆశ్రయాలుగా సిద్ధం చేసామని,నగరంలో డ్రైనేజీ లైన్లు, మేన్ హెూల్స్ , అధికంగా నీరు పారే ప్రదేశాలను గుర్తించి నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవడమైనదని ,త్రాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా ,అలాగే నీటి కాలుష్యం జరగకుండా చర్యలు చేపట్టాలని ,వర్షాల కారణంగా దెబ్బతిన్న వీధి దీపాలను వెంటనే మరమ్మతు చేయడం , కూలిన, విరిగిపడిన చెట్లను వెంటనే తొలగించేలా చర్యలు చేపట్టడమైనదని, బలమైన గాలులు వీచే అవకాశం ఉన్నందున నగరంలో శిథిలావస్థలోనున్న హెూర్డింగులను గుర్తించి వాటిని వెంటనే తొలగించే ప్రక్రియ చేపట్టాలని, అగ్ని ప్రమాదాలు సంభవించినట్లయితే ప్రజల రక్షణ దిశగా జీవీఎంసీ రీజినల్ అగ్నిమాపక అధికారి తగు చర్యలు చేపడు తున్నారని, అత్యవసర పరిస్థితుల్లో స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో అవసరమగు తక్షణ చర్యలు చేపట్టాలని, అలాగే వర్షాలు కారణంగా అప్రమ త్తంగా ఉండేందుకు జీవీఎంసీ వాహనాలను, జనరేటర్ లను, చెట్లను తొలగించే యంత్రాలను, జెసిబిలను, ట్రక్కులను, ఇంధ నాలను, సమాచార రేడియో హ్యాండ్ సెట్లను, తదితర అవసరమగు పరికరాలను సిద్ధం చేయాలని, అలాగే జోనల్, సచివాలయ పరిధిలో గల అధికారులను, ఉద్యోగులను, సిబ్బందిని రక్షణ చర్యలు దిశగా సిద్ధంగా ఉండాలని జీవీఎంసీ అధికారులకు, ఇంజనీర్లకు, జోనల్ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేయడమైనదని కమిషనర్ తెలిపారు. అలాగే ప్రజా అవగాహన దిశగా నగరంలో గల ప్రజలు గృహాల్లో విద్యుత్ పరికరాలను జాగ్రత్తగా వాడాలని, పిల్లలను నీరు నిలిచిన ప్రదేశాల్లో ఆడనివ్వ కూడదని, వర్షపు నీటిలో ప్రయాణం చేయకుండా ఉండాలని, చెట్లు, హెూర్డింగులు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు క్రింద,శిథిలావస్థ భవనాల్లో ప్రజలు ఉండరాదని ప్రజలకు కమిషనర్ సూచించారు. అత్యవసర సహాయ కేంద్రంగా జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లో గల సిటీ ఆపరేషన్స్ సెంటర్ నందు జీవీఎంసీ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైనదని ప్రజలు ఎటువంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే జీవీఎంసీ కంట్రోల్ రూమ్‌లో గల టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250 0009 కు ప్రజలు సమాచారం తెలిపి సంప్రదించాలని, అలాగే జోనల్ కార్యాలయాల్లో కూడా సంప్రదించ వచ్చునని, జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సమన్వయంతో ప్రజలకు తక్షణ సహాయం అందిస్తారని ప్రజలకు కమిషనర్ పత్రికా ప్రకటన ద్వారా సూచిస్తూ తెలిపారు.

ఘనంగా ప్రారంభమైన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

విశాలాంధ్ర - పెదగంట్యాడ : పెదగంట్యాడ మండలం ముసలినాయుడు పాలెం లోని శ్రీకృష్ణ దేవాలయంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. భక్తులు తెల్ల వారు జాము నుంచే ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేసారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఆలయానికి వచ్చిన భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసారు. ఈ కార్యక్రమంలో వంశీ కృష్ణ సేవా సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు ఉరీకూటి శ్రీను, కిల్లానీ రాజు, బి.జె.పి వార్డు అధ్యక్షులుకి ల్లానీ ముసలయ్య, స్టీల్ ఐ.ఎన్.టీయూసి నాయకులు వై.వి.రమణ, ఆలయ కమిటీ సభ్యులు రమేష్, నరేష్, డి.చిన్నారావు, అప్పల రాజు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల ఆరాధ్య దైవం గౌతు లచ్చన్న

బీసీ ఉద్యోగుల సంఘం నేత పోలాకి శ్రీనివాసరావు

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు-రైతు బాంధవుడు-అణగారిన వర్గాల ఆశాజ్యోతి, కీ.శే. సర్దార్ గౌతు లచ్చన్నను బడుగులు ఆరాధ్య దైవంగా భావిస్తారని, ఆంధ్ర ప్రదేశ్ బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ స్టేట్ ప్రెసిడెంట్ పోలాకి శ్రీనివాస రావు కొనియాడారు. విశాఖ. జిల్లా గ్రీన్ పార్క్ హెూటల్ కూడలి లో విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీ కృష్ణతో పాటు సర్దార్ లచ్చన్న 116వ జయంతి వేడుకల సందర్భంగా వారి విగ్రహానికి పలువురు బీసీ నేతలు పూల మాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ కీ.శే. లచ్చన్న శ్రీకాకుళం జిల్లా పలాస ప్రాంతంలోని, బలహీన వర్గాలకు చెందిన కులానికి చెందిన వారన్నారు. తన 17 ఏండ్ల వయస్సులోనే స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న యువకిశోరం వారన్నారు. 33 ఏండ్ల వయసులో క్విట్ ఇండియా ఉద్యమానికి దక్షిణ భారతదేశం నుండి నాయకత్వం వహించారన్నారు. ఉప్పు సత్యాగ్రహం, విదేశీ వస్త్ర బహిష్కరణ, శాసనోల్లంఘన ఉద్యమాలు నిర్వహించి, ప్రజలచే "సర్దార్"బిరుదుతో పిలిపించుకున్న మొట్టమొదటి స్వాతంత్ర్య సమర యోధుడన్నారు. పోలాకి శ్రీనివాస రావు బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వం,ఆ తరువాత కూడా రాజకీయాలను వారు తీవ్రంగా ప్రభావితం చేశారన్నారు. 5 సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా,మరోసారి ఎమ్మెల్సీగా సమర్ధవంతంగా పనిచేసిన బడుగు వర్గాల నాయకులు వారన్నారు. మొట్టమొదటి ఆల్ ఇండియా కిసాన్ మహాసభను మన రాష్ట్రంలో నిర్వహించిన వాడిగా,వారు మన రాష్ట్రంలో పుట్టడం మనకు గర్వకారణమన్నారు. ఆంధ్రప్రదేశ్ బీసీ ఉద్యోగులు సంఘం రాష్ట్ర మహిళా కార్యదర్శి బురిడీ కళ్యాణి మాట్లాడుతూ బడుగు వర్గాలకు దేవాలయ ప్రవేశం కల్పించడం కోసం, హరిజనవాడల్లో హరినామ సంకీర్తనలు పాడిస్తూ, వారికి ఆలయ ప్రవేశం కల్పించి, అంటరానితనం నిషేధం చేసి చూపించారన్నారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కే. లక్ష్మణమూర్తి మూర్తి మాట్లాడుతూ జై ఆంధ్ర ఉద్యమం చేపట్టి,పరిపాలనా సౌలభ్యం కోసం చిన్న రాష్ట్రాల ఏర్పాటు ఆవశ్యకతను,ఆనాడే గుర్తించి పోరాడిన నాయకుడు గౌతు లచ్చన్న గారన్నారు. అట్టి గొప్ప మహానాయకుని జయంతి-వర్ధంతులను ప్రభుత్వమే నిర్వహించడం అభినందనీయమని, అందుకు సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి బీసీ సంక్షేమ సంఘం విశాఖ జిల్లా తరపున కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో పలువురు బీసీ నాయకులు పాల్గొని ప్రసంగించారు.

ఆర్ఎస్ ప్లే స్కూల్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర - పెదగంట్యాద : ఈరోజు 67వ వార్డు అప్పన్న కాలనీలో గల ఆర్ ఎస్ ప్లే స్కూల్ నందు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల డైరెక్టర్ పాలవలస భాస్కర్ రావు విద్యార్థులకు శ్రీకృష్ణుడి జన్మ వృత్తాంతం, జీవిత విశేషాలు వివరించారు. ఈ సందర్భంగా పూర్వ ప్రాథమిక విద్యార్థులు చిన్ని కృష్ణులు, గోపికలు, కుచేలుడి వేశాధారణ లో విచ్చేసి ఆట పాటలు, కోలాటాలు, శ్రీకృష్ణుడి లీలలపాటలకు డాన్సులు వేసి తో సందడిచేసారు. విచిత్ర వేషధారణ పోటీలు నిర్వహించారు. చిన్నారులంతా ఎంతో ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది సునీత, శిరీష, సత్యవతి, అపర్ణ, జానకి పాల్గొన్నారు.

75వ వార్డులో సర్దార్ శ్రీ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు

విశాలాంధ్ర - పెదగంట్యాద : ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు సర్దార్ శ్రీ గౌతు లచ్చన్న గారి 116వ జయంతి కార్యక్రమాన్ని పెద గంట్యాడలో స్టీల్ హెచ్ఎంఎస్ నాయకులు దొమ్మేటి అప్పారావు గారి ఆధ్వర్యములో ఘనముగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో ముఖ్య అతిథిగా పాల్గొన్న 75వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి పులి లక్ష్మీబాయి వెంకట రమణా రెడ్డి ముందుగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆమె మాట్లాడుతూ ఉత్తరాంధ్ర నుండి,స్వతంత్రం కోసం, బడుగు వర్గాల హక్కుల కోసం ఎంతో కృషి చేసిన వ్యక్తి సర్దార్ శ్రీ గౌతు లచ్చన్న గారు అని, ఆయన సేవలను గుర్తించి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు ఆయన జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయడం ఆయన ప్రతిష్ట ను మరింత పెంచింది అని అన్నారు. ఈ కార్యక్రమములో విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి జన సేన నాయకులు బొంతు కనకా రావు, సీపీఐ నాయకులు ఎల్లేటి శ్రీనివాస రావు ఇతర కూటమి నాయకులు పెద్దాడ సోము నాయుడు దొమ్మేటి నాగరాజు,కడవల రమణ,నామాల శ్రీకాంత్, లక్ష్మీ, మొల్లి అప్పారావు, దొమ్మేటి పెరుమాళ్, సూరిబాబు, మురళీ, శంకర్ రెడ్డి, మొల్లి సోము నాయుడు, కాకినాడ అప్పల రాజు దొమ్మేటి రాము నాయుడు , అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

విశాలాంధ్ర - అనందపురం : ఆనందపురం మండలం, గంభీరం (ఐఐఎం రోడ్)లోని హరే కృష్ణ వైకుంఠంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ నిష్కించిన భక్త దాస్, అంబరీష్ దాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు స్వయంగా పాలతో బాలగోపాలునికి అభిషేకం చేసి ఆధ్యాత్మిక ఆనందం పొందారు. శనివారం మహాభిషేకంలో సప్తనదుల జలాలతో, 108 పవిత్ర కలశాలతో, పండ్ల రసాలు, పంచామృతం, పంచగవ్యంతో అంగరంగ వైభవంగా అభిషేకం చేశారు. వేలాదిగా భక్తులు హాజరై శ్రీకృష్ణుని దర్శించి ప్రసాదం స్వీకరించారు. ఉయ్యాల సేవ, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రముఖ కళాకారులు, విద్యాసంస్థల విద్యార్థులు చేసిన ప్రదర్శనలు భక్తులను అలరించాయి. హరి నామ జపమండపంలో 108 పలకలతో ఏర్పాటు చేసిన హరినామ జపంలో భక్తులు 108 మార్లు జపం చేసి మనసుకు ప్రశాంతి పొందారు. ఆటల పోటీల్లో ఉట్టిమహోత్సవం, కృష్ణతో సెల్ఫీ, చిత్రాలలో తేడాలు గుర్తించడం, క్విజ్ పోటీలు భక్తులను ఆకట్టుకున్నాయి. 17న మూడవ రోజు కార్యక్రమంగా వ్యాసపూజ, భక్తివేదాంత స్వామి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 1000 రకాల వంటకాలతో నైవేద్యం, నందోత్సవం ప్రత్యేకంగా నిర్వహించనున్నామని నిర్వాహకులు తెలిపారు.

నేడు భూలోకమాత పండగ

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం హైస్కూల్, బీసీ యాదవుల కాలనీ సమీపంలో గల భూలోకమాత అమ్మవారి పండు గను ఆదివారం నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ సన్నాహాలు ముమ్మరం చేసింది. దేవుడు ఇంటి నుండి అమ్మవారిని పసుపు కుంకుమలతో తీసుకువచ్చి గ్రామ పురవీధుల్లో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి పూజలు చేపడుతుంటారు. వీటిలో భాగంగా ఆదివారం ఉదయం అమ్మవారికి పసుపు, కుంకుమలు, సాయంత్రం 6.30 గంటలకు గ్రామంలోని దేవుడి ఇంటి నుండి ఆలయం వరకు శోభాయాత్ర (ఊరేగింపు) ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

ఉచిత బస్సు స్త్రీ శక్తి పథకానికి విశేష స్పందన

ఏర్పాట్లను పరిశీలించిన ఆర్టీసీ అధికారులు

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : విశాఖపట్నం జిల్లా రీజినల్ మేనేజర్ స్త్రీ శక్తి పథకం ఉచిత బస్సు ప్రయాణం పరిశీలించారు. శనివారం కృష్ణా ష్టమి సందర్భంగా సెలవు కావడంతో అధిక సంఖ్యలో మహిళలు ప్రయాణా లకు తరలివచ్చారు. ద్వారకా బస్ స్టేషన్ లో జిల్లా రీజినల్ మేనేజర్ బి.అప్పలనాయుడు తనిఖీ చేసినారు. బస్సుల్లో మహిళలు ఆధార్ కార్డులు తో ప్రయాణించుటకు సిద్ధపడి ఉన్నారు. అదేవిధంగా ఎక్కువ మంది ప్రయాణికులు సింహాచలం దర్శనానికి వెళ్లడమైనది. అదేవిధంగా ఎక్కువ మహిళలు విశాఖపట్నం శ్రీకాకుళం విశాఖపట్నం-ఎలమంచిలి విశాఖపట్నం-విజయనగరం రూట్లలో ప్రయాణించుటకు సిద్ధపడి ఉన్నారు. ప్రతి బస్సుకు విపరీతమైన స్పందన ఉంది. విశాఖపట్నంలో ఉన్న నాన్ స్టాప్ సర్వీస్ లకు ఎక్కువ పురుషులు వచ్చారు. మహిళలందరూ ఏపీఎస్ఆర్టీసీ ఉచిత పథకము స్త్రీ శక్తి పథకము ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉన్నదని తెలియజేశారు. విశాఖపట్నం నుండి జిల్లా లో ఏపీఎస్ఆర్టీసీ ముఖ్య పాయింట్స్ లో, ఉన్న ప్రతి పాయింట్ లోనూ కూడా శనివారం అధికారులు సూపర్వైజర్లు పరిశీలించి మహిళా ప్రయాణికుల దగ్గర అభిప్రాయ సేకరణ తీసుకొని వారి యొక్క స్పందన గ్రహించి తదార అనుగుణంగా బస్సు సర్వీసులు నడపడం ప్రణాళిక రూపొందిస్తున్నారని తెలియజేసి యున్నారు. డీబీఎస్ కాంప్లెక్స్ లో ఫస్ట్ బస్సు బయలుదేరినప్పుడు ఉచిత బస్సు స్త్రీ శక్తి పథకం అమలు సందర్భంగా చాక్లెట్స్ బిస్కెట్స్ వంచడం అయినది. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా అధికారులు సూపర్వైజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

ట్వింకిల్ విద్యానికేతన్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర - పెదగంట్యాద : ట్రింకిల్ విద్యానికేతన్‌లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యా ర్థినులు, పిల్లలు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయు రాళ్లు పాల్గొన్నారు. ప్రిన్సిపల్ మేడం బి.శాంతి మాట్లాడుతూ శ్రీ కృష్ణాష్టమి విశిష్టత గురించి తెలియజేశారు. శ్రావణ మాసంలో అత్యంత భక్తిభావంతో, ఆధ్యాత్మిక మార్గంలో శ్రావణ మాసాన్ని జరుపుకుంటారు. ముఖ్యంగా ఈ మాసంలో శ్రావణ శుక్రవారాలు, వరలక్ష్మీ వ్రతంతో పాటు మరో విశేషం కూడా ఉంది. ఈ మాసంలోనే శ్రీ కృష్ణుని జన్మదినం శ్రీకృష్ణాష్టమి వేడుకలు. తన లీలలతో భక్తి , జ్ఞానం, యోగం , మోక్షం గురించి ప్రపంచానికి తెలియజేసిన శ్రీకృష్ణ పరమాత్మ పుట్టిన శుభదినం శ్రీ కృష్ణాష్టమి. దీనినే కృష్ణ జన్మాష్టమి అని కూడా అంటారు. అంతేకాదు గోకులాష్టమి, శ్రీకృష్ణ జయంతిగా కూడా అందరూ విశేషంగా జరుపుకుంటారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలు ఉత్సాహం ఉట్టి కొట్టి సంబరాన్ని జరుపుకున్నారు. మట్టికుండలో పెరుగు పాలు చిల్లరడబ్బులు సేకరించి దానిని ఉట్టి లో పెట్టి పొడవైన తాడుతో కట్టి క్రిందకి పైకి లాగుతూ ఆ ఉట్టిని పగలగొట్టడానికి సమిష్టిగా ఉట్టి కొట్టి వేడుకను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు లక్ష్మి, రామలక్ష్మి, కల్పన, లిల్లీ, మోహిని, మనీ,రేవతి, పార్వతి పాల్గొన్నారు.

75వ వార్డులో స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం

విశాలాంధ్ర - పెదగంట్యాద : గాజువాక నియోజకవర్గం 75వ వార్డు పరిధిలో సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా స్త్రీ శక్తి ఉచిత బస్సు కార్యక్రమం 75వ వార్డు కార్పొరేటర్ ఎక్స్ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు పులి లక్ష్మీబాయి రమణ రెడ్డి గారు ఆధ్వర్యంలో విశిష్ట అతిథి గాజువాక డిపో అసిస్టెంట్ మేనేజర్ సాయి తులసి గారు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉచిత బస్సు ప్రయాణాన్ని పెదగంట్యాడ జంక్షన్ నుంచి దయాళ్ నగర్ , దయాళ్ నగర్ నుండి పెదగంట్యాడ జంక్షన్ వరకు మహిళలతో ప్రయాణం చేసి జీరో టిక్కెట్ మహిళలకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ,వార్డు అభివృద్ధిలో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒక్క ఏడాదిలోనే సుమారు 8 కోట్ల అభివృద్ధి పనులు చేయించామని, సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా మొన్న దీపం పథకం, నిన్న తల్లికి వందనం, నేడు స్త్రీ శక్తి మహిళలకు ఉచిత బస్ ప్రయాణం ప్రారంభించడం శుభ సూచకమని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చిన పార్టీగా కూటమి ప్రభుత్వం చరిత్రలో తెలుస్తుందని అన్నారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దదా సోము నాయుడు, నంబరు సింహాద్రి, మొల్లి అప్పారావు, దొమ్మెటి పెరుమాళ్ళ, అంజురి దీపక్, బీజేపీ లక్ష్మి, బస అప్పలరెడ్డి, మొల్లి సోము నాయుడు, సన్ని యాదవ్, గంట్యాడ పోల్యయ్య, మోల్లి రమణ, టేకేటి పెంటయ్య, పులి రాము దొమ్మేటి నాగరాజు, నమాల శ్రీకాంత్, సీడి రాజు దొమ్మేటి సోము నాయుడు, మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రామాయణం సారాన్ని వివరించడమే 'విక్టరీ ఆఫ్ గుడ్ ఓవర్ ఈవిల్' : తాలారి ఆనంద్ మహేష్



విశాలాంధ్ర - విశాఖపట్నం : "విక్టరీ ఆఫ్ గుడ్ ఓవర్ ఈవిల్" అనే పుస్తకం రామాయణ యొక్క తక్కువ-తెలిసిన కథలు మరియు పాత్రలను కుశనాబా కింగ్ యొక్క దృక్కోణాల నుండి షుర్పనాఖ మరియు రావణ రథసారహిత వరకు కూడా అన్వేషిస్తుంది. ఈ పుస్తకం ఆధునిక పాఠకుల కోసం తాజా అంతర్దృష్టులను అందించడానికి ప్రయత్నిస్తోంది, మతం మరియు స్వయం సహాయక అంశాలను మిళితం చేస్తుంది. రచయిత తాలారి ఆనంద్ మహేష్ తెలిపారు. వాల్మీకి ఇతిహాసం నుండి అనువదించబడిన సంస్కరణలో పాతుకుపోయిన ఈ పుస్తకం దీనిని సృజనాత్మక కథతో రచించడం జరిగింది. ఈ పుస్తకం నాయకులు, విద్యార్థులు, కుటుంబాలు మరియు నిపుణుల కోసం అవసరమైన జీవిత పాఠాలను అందిస్తుందని ఆయన అన్నారు. రామా, లక్ష్మణ్, హనుమాన్ మరియు రావణకు మించి, ఈ పుస్తకం రామాయణ తరచుగా విస్మరించబడిన పాత్రలలోకి ప్రవేశిస్తుంది రాక్షసాస్, సైడ్ స్టోరీస్ మరియు రామాయణం యొక్క క్షణాల నుండి సూక్ష్మ జీవిత పాఠాలను అందించడానికి ప్రయత్నిస్తుంది. ఇది రామాయణంపై ఆధునిక ప్రపంచవ్యాప్త టేక్, తద్వారా మతం మరియు ప్రాంతాన్ని మించి, నేటి పరిస్థితులు మరియు సవాళ్ళ కోసం అర్థం చేసుకున్న ఇటిహాస్ ద్వారా సార్వత్రిక జ్ఞానాన్ని అందిస్తుంది. ఈ రచయిత మాట్లాడుతూ "మన ఆధునిక ప్రపంచంలో పురాతన జ్ఞానం యొక్క ఆన్స్ చిత్యాన్ని అర్థం చేసుకోవడానికి మరియు ప్రతిబింబించే నా ప్రయత్నాన్ని ప్రతిబింబిస్తుంది. 'రామాయణ జ్ఞానాన్ని అన్‌లాక్ చేయడం' చాలా మంది భారతీయులకు మరియు ప్రపంచ పౌరులకు కూడా సంబంధించినది, ఎందుకంటే వారిలో చాలామంది పూర్తి రామాయణాన్ని చదవలేదు, మరియు చాలా మంది భవిష్యత్తులో దీనిని ప్రయత్నించే అవకాశం కూడా లేదు. అందువల్ల, నా పుస్తకం ప్రాప్యత భాషలో లోతైన బోధనలను సులభతరం చేస్తుంది, మన ఇటిహాస్‌ను అందరికీ జీవన మార్గదర్శకంగా మారుస్తుంది. కళా ప్రక్రియలో కొన్ని పుస్తకాలు ఉన్నప్పటికీ, నా పుస్తకం ఇతరులకన్నా విస్తృతమైన కథలు మరియు దృక్పథాలను అందిస్తుంది అని నేను నమ్ముతున్నాను"

రచయిత గురించి

ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూర్ జిల్లాలోని వినుకోండలో జన్మించిన తాలారి ఆనంద్ మహేష్ ఢిల్లీలో పెరిగారు, అక్కడ నేను సెంట్రల్ స్కూల్లో చదువుకున్నరు 1999 లో సింబియోసిస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మీడియా అండ్ కమ్యూనికేషన్‌లో మీడియా అండ్ కమ్యూనికేషన్ కోర్సులో చేరి 2001 లో ఎస్ ఐ ఎం సి నుండి పట్టా పొందారు. ప్రైవేట్ మరియు పబ్లిక్ రంగాలలో పబ్లిక్ రిలేషన్స్ కార్పొరేట్ కమ్యూనికేషన్లకు సంబంధించిన పాత్రలను పోషించారు.

స్నిగ్ధ శ్రీ దేవి ఫుట్బాల్ ఇన్విటేషన్ టోర్నమెంట్ విజేతగా ఎస్ఆర్కె ఎఫ్సి వైజాగ్ జట్టు

విశాలాంధ్ర - భీమిలి : శుక్రవారం కలిగొట్ల స్నిగ్ధశ్రీ జయంతి సందర్భముగా, భీమిలి ఫుట్ బాల్ గ్రౌండ్ నందు మధ్యాహ్నం 4 గ. నుండి 6గం వరకు, కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్,ఆధ్వర్యంలో "స్నిగ్ధశ్రీదేవి ఫుట్ బాల్ ఇన్విటేషన్ టోర్నమెంట్ " ఉత్తరాంధ్ర (విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం) జిల్లాల జట్ల మధ్యజరిగిన ఫైనల్ మ్యాచ్ లో ఎస్ఆర్కె ఎఫ్సి వైజాగ్ జట్టు విన్నెర్స్ గా, ఎస్పిఎం ఎఫ్సి చిట్టివలస జట్టు రన్నర్స్ గా గెలిపొందారు. ఈ కార్యక్ర మానికి, ముఖ్య అతిధిగా ఏపీ స్టేట్ ఫుట్బాల్ అసోసియేషన్ మరియు వైజాగ్ డిస్ట్రిక్ట్ ఫుట్బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అయిన కోటగిరి శ్రీధర్ ఎక్స్ ఎంపీ చేతులు మీదుగా, విన్నర్స్ కు 50,000/- రూ. నగదు, టోర్నమెంట్ ట్రోఫీ, ఇతర బహుమతులు, మరియు రన్నర్స్ కు 25,000/-రూ. నగదు, ట్రోఫీ, ఇతర బహుమతులు, ఇంకా టోర్నమెంట్ బెస్ట్ ప్లేయర్ కు 5000/- రూ నగదు ఇతర బహుమతి ఇవ్వడం జరిగింది. మరియు భీమిలి లో ఉన్న పాత ఫుట్బాల్ ప్లేయర్స్ కు గౌరవంగా శాలువా తో సత్కరిందం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్,కలిగొట్ల సూర్య నారాయణ మూర్తి, కలిగొట్ల భానోజీరావు, కలిగొట్ల శ్రీనివాసరావు, అత్తిలి చినబాబు, గంటా నూకరాజు, మైలపల్లి షణ్ముఖరావు, మరియు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

శొంట్యంలో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

విశాలాంధ్ర - అనందపురం : ఆనందపురం మండలం శొంట్యం గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. గత 30 సంవత్సరాల నుంచి బాలగోకులం వేడుకలు ఇక్కడ నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. సామాజిక వేదిక రామాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా శ్రీకృష్ణుని వేషధారణలు అందరిని ఆకట్టుకునేలా చేశాయి. ఖండ కార్యవాహ బాలి రవి, మండల కార్యవాహ కోరుకొండ మూర్తి ఆధ్వర్యంలో శనివారం ఈ వేడుకలు గుడిలోవ విజ్ఞానవిహార, వెంకట్ వీద్యా పీట్ పాఠశాల, విద్యార్థులతో గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాల్గొన్న విద్యార్థులకు అనంతరం

బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ,గ్రామ పెద్దలు లంక రాంబాబు, కోరుకొండ వెంకట్రావు, కోరుకొండ రామలక్ష్మి, ఎర్ర రాజు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.